





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 31 జులై 2025    8 పేజీలు




# కిక్కే. కిక్కు..!

- పల్లెలను కిక్కెక్కిస్తున్న మినీ మద్యం షాపులు
- బార్ లుగా మారిన మద్యం దుకాణాలు
- ప్రోత్సాహిస్తున్న ఎక్సైజ్ శాఖ..!

మద్యం షాపులు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రతి పల్లెలో కిక్కిస్తున్నాయి.. జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లెలో మద్యం బెల్టు షాపులు వెలిశాయి. అధికార పార్టీ నేతల కనుసన్నల్లో ఈ మద్యం షాపులు యదేచ్చగా సాగుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునికి తేలుతున్నారు. ఎక్కడ మద్యం బెల్టు షాపు వెలిస్తే మాకేంటి అనే ధోరణి ఎక్సైజ్ అధికారుల్లో కనిపిస్తోంది. జిల్లాలో ప్రతి మద్యం షాపు నుండి నెలనెలా మామూళ్లు ఎక్సైజ్ అధికారుల జేబుల్లోకి వెళుతున్నాయి. అంతేకాదు మద్యం షాపు వ్యాపారులు క్రింది స్థాయి పోలీస్ స్టేషన్ దగ్గర నుండి ఎక్సైజ్ శాఖ, అధికార పార్టీ నాయకులకు నెలవారి మామూలు పంచుతున్నారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేల హవా కూడా సాగుతోంది.

..3లో

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల

- తొలి విడత రైతు ఖాతాల్లో రూ 7 వేలు జమ
- ఇందులో రూ 2 వేలు ప్రధాని కిసాన్ నిధులు
- గ్రామ వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా ప్రదర్శన

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మరో రెండు రోజుల్లో అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనుంది. ఇప్పటికే ప్రభుత్వం ఇందుకు సంబంధించిన విధి విధానాలను పూర్తి చేసింది. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత సాధించి జాబితాలో పేర్లు ఉన్న రైతులు ఈ కేవైసీ, బయోమెట్రిక్ ని తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లు రైతులకు సూచించారు. ఈ పథకంలో అర్హత పొందిన రైతుల జాబితాలను ఇప్పటికే సచివాలయాల్లో ప్రదర్శించారు. రైతులందరూ ఈ జాబితాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. అయితే ఈ కేవైసీ, బయోమెట్రిక్ తప్పనిసరిగా

మిగతా 3లో



# ఆగస్టు 1 నుండి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ అమలు

## ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## గుంటూరు నగర కమిషనర్ వెల్లడి



**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తులకు ఆటో మ్యూటేషన్ ని ఆగస్ట్ 1 నుండి రాష్ట్రంలోని 17 కార్పోరేషన్లలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ ఆగస్ట్ ఒకటి నుంచి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆస్తులకు ఆటోమ్యుటేషన్ విధానంతో రిజిస్టేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటి పన్ను, కుళాయి పన్నుపేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన అనంతరం, ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడు తుందని, ప్రస్తుతం అమలు చేయనున్నఆటో మ్యుటేషన్ విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని, ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని తెలిపారు.







# స్మార్ట్ మీటర్లు వెంటనే తొలగించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే నిలుపుదల చేయాలని ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లు వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొల్లిపర మండలం వల్లభాపురం పేరంటాలమ్మ గుడి వద్ద రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ స్మార్ట్ మీటర్ ని పగలగొట్టాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన కాలంలో కరెంటు చార్జీలు భారం తగ్గకపోగా మరింత పెరగటం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. అదానీ స్మార్ట్ మేటర్ అయ్యే ఖర్చు రూ. 9 వేల నుండి రూ. 18 వేలు రానున్న కాలంలో ప్రతినెల వాయిదాల పద్ధతులు జనము నుండి వసూలు చేస్తారని తెలిపారు. విద్యుత్ పంపిణీ మొత్తం అదాని కంపెనీకి అప్పగించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని వివరించారు. దీని ఫలితంగా రైతులకు మరియు ఎస్సీ ఎస్టీలకు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్తు రద్దవుతుందని ఆందోళన వ్యక్తపరిచారు. ఇప్పటికే వినియోగదారుల నుండి వసూలు చేసిన 2007 కోట్ల రూపాయలు తిరిగి చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ వినియోగదారుల నుండి సంతకాలు సేకరించి ఆగస్టు 5 6 7 తేదీల్లో గ్రామ సచివాలయాల్లో అధికారులకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో వినియోగదారులందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సమావేశంలో లింక్ రెడ్డి నాగేశ్వరెడ్డి కేసరి మాధవరెడ్డి బొట్ట ప్రసాద రెడ్డి కొండ లక్ష్మారెడ్డి లంకిరెడ్డి పిచ్చిరెడ్డి కొండ శివారెడ్డి వెంకట్రెడ్డి లంకిరెడ్డి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా పార్టీ జెండాలు లేకుంటే ఎట్లా



**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జనసేన టీడీపీ నాయకులకు చిన్న ఘర్షణ జరిగింది. బుధవారం మధ్యాహ్నం ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ ల ప్రమాణస్వీకార కార్యక్రమం లో జనసేన పార్టీ నుండి చైర్మన్ గా ప్రమాణం చేస్తున్న బొందలపాటి అమరేశ్వరి కు అనుకూలంగా జనసేన నాయకులు నినాదాలు చేశారు. ఆ సమయంలో వారిని వారించే ప్రయత్నం చేసిన టీడీపీ నాయకులు వారిపై ఘర్షణ కు దిగారు. దీనిపై తగ్గని జనసేన నాయకులు మా పార్టీ జెండాలు ఎక్కడ అని ప్రశ్నించడం తో స్థానిక శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు యూస్ లెస్ ఫెలోస్ అంటూ నోరు పారేసుకున్నారు, దీనితో గొడవ పెద్దది కాకుండా స్థానిక టీడీపీ నాయకులు జనసేన నాయకులు ను పక్కకు పంపడంతో పెద్ద గొడవ తప్పిందని అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు.

# మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా, మన్నవ మోహన కృష్ణ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలం కట్టమూరు గ్రామంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు మందడి శ్రీహరిచే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నాట్స్ చైర్మన్ ప్రశాంత్ ప్రారంభించారు. స్థానికులు భారీగా ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్ అందజేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా కోరారు. ఉచితంగా వైద్యశిబిరాన్ని నిర్వహించినందుకు శ్రీహరికి, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కన్నా అమెరికా తెలుగు సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మందడి శ్రీహరిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో వున్నా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విద్యుత్ బకాయి వసులయ్యేలా చర్యలు తీసుకోవాలి

## – కలెక్టర్ నాగలక్ష్మికి అర్జీ అందజేసిన ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు సుభాని



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరికి చెందిన శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్లుల 42 కోట్ల పైబడి విద్యుత్ బకాయి వసూలు చేయాలని, పెద్ద మొత్తంలో బకాయికి కారణమైన అప్పటి విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది షేక్ సుభాని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి కి చెందిన శ్రీ వెంకట శివ పార్వతి స్పిన్నింగ్ మిల్లుల చెందిన 42 కోట్ల పైబడి విద్యుత్ బకాయి త్వరితగతిన వసూలుకు రెవిన్యూ రికవరీ యాక్ట్ కింద ఫారం %జ% ఇచ్చి విద్యుత్ బకాయి వసూలు చేసి జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు ఒక నెల విద్యుత్ బకాయి చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్ తీసేస్తామని నానా హంగామా చేసే అధికారులు మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి చెందిన స్పిన్నింగ్ మిల్లులకు ఇంత పెద్ద మొత్తంలో విద్యుత్ బకాయికి కారకులైన అప్పటి విద్యుత్ అధికారులను విధుల నుంచి వెంటనే తొలగించి, విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మద్దాలగిరి తన ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వంలో శ్రీ వెంకటశివ పార్వతి స్పిన్నింగ్ మిల్లు అడ్డుపెట్టుకొని కొన్ని వందల కోట్ల రూపాయల రుణమాఫీ లబ్ధి చేకూర్చుకొని విద్యుత్ బకాయి చెల్లించలేదుని ఫారం A,ఫారం B, ఇచ్చినప్పటికీ ఎటువంటి సమాధానం లేదని, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద ఫారం C తక్షణమే అమలు చేసి ఆస్తులను స్వాధీన పరచుకొని విద్యుత్ బకాయి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వసనియ సమాచారం ప్రకారం తమిళనాడు కోయంబత్తూర్ లోని కొన్ని వందల కోట్ల విలువ చేసే రిసార్ట్, మేడికొండూరు మండలం పాలడుగు గ్రామం వద్ద 25 ఎకరాల భూమి, శ్యామల నగర్ లోని 100 కోట్ల విలువచేసే భవనం తన ఆస్తులను బినామీలపై ఆస్తులను బదలా యించడం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే ఈ ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు , పేరు మార్పులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ నాగలక్ష్మి రెవెన్యూ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిసాం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ యు సంక్షేమ హాస్టళ్ల బాటలో భాగంగా పొన్నూరు నియోజకవర్గంలోని పెద్దకాకాణి మండలం బిసి హాస్టల్ పరిశీలన కాకాని నియోజకవర్గం అద్యక్షులు గోపీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది ఈ ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ విద్యార్థులకు మినరల్ వాటర్ సదుపాయం లేదు అంతేగాక కొన్ని ఇబ్బందులు ఉన్నాయి అని పేర్కొన్నారు వారికి వైఎస్ఆర్ యు ఎప్పుడు తోడు ఉంటుంది అని బరోసా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా అధ్యక్షులు C H. వినోద్ కుమార్ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై అక్కడ వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి స్వయంగా వారినే అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధి బండ్లమూడి భాను కిరణ్, చేబ్రోలు మండల అధ్యక్షులు రేవంత్ మండల బీసీ నాయకులు పోతురాజు గోపి మరియు విద్యార్థి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం

## – జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ సయ్యద్ జియావుద్దీన్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మానవ అక్రమ రవాణా ఒక ప్రాథమిక నేరం అని, ఇటువంటి కేసులు గణనీయంగా పెరిగిపోతున్నాయని జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ సయ్యద్ జియావుద్దీన్ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ సిస్టర్ విద్య ఆద్వర్యంలో నగరంలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ సయ్యద్ జియా ఉద్దీన్ పాల్గొని ప్రసంగించారు. మానవ అక్రమ రవాణా అనేది ఒక ప్రాథమిక నేరం అని, దీనివల్ల మానవుని హక్కులు కాల రాసినట్లే అన్నారు. రోజు రోజుకి ఈ మానవ అక్రమ రవాణా కేసులు గణనీయంగా పెరిగి పోతున్నాయని కేంద్ర నిఘా సంస్థ పేర్కొన్నది అని తెలిపారు. కేంద్ర నిఘా సంస్థ లెక్కల ప్రకారం గత ఏడాది కాలం లో షుమారు 2226 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు అయ్యాయని, అందులో భాగంగా మన రాష్ట్రంలో 1514 మంది పిల్లలు ఈ అక్రమ రవాణా కు గురి అయ్యారని తెలిపారు. మానవ అక్రమ రవాణా కేసులు నమోదు అయ్యే మొదటి 5 స్థానాలలో మన రాష్ట్రం కూడా ఉందని గుర్తు చేశారు. సిస్టర్ విద్య మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది చాపకింద నీరు లా వ్యాపిస్తుందని, ఈ మానవ అక్రమ రవాణా చేసే వారు సమాజంలో గొప్పవారుగా చెలామణి అవుతూ ఉంటారని తెలిపారు. వీరికి చాలా నెట్వర్క్ ఉంటుందని, దీనిని గుర్తించటం ఒక్కరివల్ల కాదన్నారు. మన అందరి సమష్టి కృషితోనే మానవ అక్రమ రవాణా అరికట్టే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సిబ్బంది ఎం.నాగమణి ఏ. పోతురాజు బి. విజయలక్ష్మీ జె. ఇశ్రాయేల్ వి. సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# మన ప్రభుత్వం లో అందరికి మంచి జరిగింది



**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :** మన ప్రభుత్వంలో అందరికి మంచి జరిగింది అని అర్హులైన అందరికి అన్ని సంక్షేమ పథకాలు అందాయని వైసీపీ మండల కన్వీనర్ షేక్ ఖాసీం పీరా అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని పూసులూరు, పమిడివారిపాలెం గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఖాసీం పీరా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచారాని, వారు గెలిచిన నాటి నుండి హామీలు అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అయన చెప్పార. రెండు గ్రామాల్లో ఇంటింటికి తీరుగుతూ ప్రభుత్వం యొక్క వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు. అయన వెంట కూరేటి భూషయ్య,దివ్వి రాంబాబు, పమిడి దుర్గాప్రసాద్, ఎన్ కేశవ, బొనిగల సుబ్బారావు, భాషా, తోకల శ్రీను, సురేష్, రవీంద్ర, అల్లడి వెంకటేశ్వర్లు, గేరా గణేష్, వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎండిఓలు గ్రామ కార్యదర్శులకు శిక్షణ



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు సమావేశ మందిరంలో జిల్లాలోని అందరు డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రతి మండలం నుండి 5 గురు పంచాయతి కార్యదర్శులకు పంచాయతి అభివృద్ధి ప్రణాళిక కు సంభందించిన పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 2.0 కు సాంకేతిక అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గుంటూరు వి.జ్యోతి బసు ముఖ్య అతిధి గా పాల్గొని పి ఎ ఐ పోర్టల్ కు సంభందించి అంశాలపై ప్రతి ఒక్కరు పూర్తీ స్తాయిలో అవగాహనా పెంచుకొని సకాలంలో పూర్తీ చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి గుంటూరు డి ఎల్ పి కె. శ్రీనివాస రావు పాల్గొన్నారు. శిక్షణ తరగతులకు వచ్చిన ప్రతి ఒక్కరికి డి పి ఎం డి. రవీంద్ర బాబు పూర్తీ స్తాయిలో శిక్షణను ఇచ్చి సాంకేతిక పరంగా కార్యదర్సులకు వచ్చిన పలు సందేహాలు నివృత్తి చేశారు. ముఖ్య అతిధిగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, గుంటూరు వి.జ్యోతి బసు జిల్లా నందు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ కు సంభందించి సిటిజన్ ఫీడ్ బుక్ అందరు పంచాయతి కార్యదర్సులు తమ పరిధిలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల

**మొదటిపేజి తరువాయి**

చేయించుకోవాలని సూచించారు. సాధించిన రైతుల పేర్లను మరో రెండు రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం నిధులను విడుదల చేయనుంది. ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి ఒకొక్క రైతు ఖాతాల్లో తొలి విడతగా రూ.7 వేలు జమ చేస్తారని చెబుతున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ నిధులు రెండు వేల రూపాయలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ఐదు వేల రూపాయలు జమ చేయనునట్లు అధికారులు తెలిపారు. రైతులు ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో...** ఖరీఫ్ సీజన్ ప్రారంభయినా ఇంకా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై రైతులు ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినా తమకు విత్తనాల కొనుగోలుకు, యూరియా, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు అవసరమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయకపోవడంపై ఇబ్బందులు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ పథకం నిదులతో కలిపి విడుదల చేయాలని నిర్ణయించడంతో ఇంత ఆలస్యమయిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ పథకం అర్హులైన అన్నదాతలందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవకు సంబంధించిన నిధులను సిద్ధం చేసినట్లు తెలసింది.

**ఏడాదికి మూడు విడతలుగా...** అన్నదాత సుఖీభవ పథకం కింద పీఎం కిసాన్ పథకం తరహాలోనే ఏడాదికి మూడు విడతలుగా జమ చేస్తామని చంద్రబాబు తరచూ చెబుతున్నారు. వచ్చే నెలలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేరెండువేలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు నిధులు ఇచ్చిమొత్తం ఏడువేల రూపాయలు జమచేయాలని భావిస్తుంది. వ్యవసాయ శాఖ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన లబ్దిదారులను గుర్తించింది. కౌలు రైతులకుకూడా ఈ పథకంవర్తిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్ లో 47.77 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు తెలిసింది. అయితే ఆగస్టు 2వ తేదీన అర్హులైన అందరికీ, పీఎం కిసాన్ పథకం వర్తించే వారందరితో పాటు కౌలు రైతులకు కూడా డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత తొలిసారి అన్నదాతలకు ఈ పథకాన్ని ప్రభుత్వం వర్తింప చేయనుంది.

# ప్రజా నాయకుడు ఎమ్మెల్యే నసీర్

### మైనారిటీ కమిటీ చైర్మన్గా ఎంపిక కావడం గర్వకారణం

### మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆశిస్తున్నాం

### ఎమ్మెల్యే నసీర్ ను సన్మానించిన మైనారిటీ, గోల్డ్ వర్కర్స్,

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజల కోసం నిత్యం కష్టపడే నాయకులకి పదవులు వెతుక్కుంటూ వస్తాయని వివిధ అసోసియేషన్ నాయకులు అన్నారు. అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే నసీర్ ఎన్నికైన సందర్భంగా బుధవారం స్థానిక అంజుమన్ షాదీఖానాలో మాయాబజార్ వర్కర్స్ అసోసియేషన్, మైనారిటీ కమ్యూనిటీ నాయకులు, చౌత్రా సెంటర్లో గోల్డ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్ కు ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే నసీర్ ఎమ్మెల్యే నసీర్ నియమితులవడం గర్వకారణం అని చెప్పారు. మొదటి నుంచి ప్రజల కోసం నిత్యం కష్టపడే నాయకులకు పదవులు వాటి అంతట అవే వస్తాయని చెప్పడానికి ఎమ్మెల్యే



నసీర్ నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులకు మరిన్ని పదవులు రావాలని ఈ సందర్భంగా ఆశించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారికి తాము వెన్నంటే నిలుస్తామని పేర్కొన్నారు.

# పేదరికం లేని సమాజం కోసం సీఎం కృషి

## ఎమ్మెల్యే గళ్లా మాధవి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య:** పేదరిక నిర్మూలన కోసం సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు ఎల్వీఆర్ క్లబ్ లో చార్టెడ్ అకౌంటెంట్స్ తో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్స్ పేదరిక నిర్మూలనకు సహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేసారు. దీనికి చార్టెడ్ అకౌంటెంట్స్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు చార్టెడ్ అకౌంటెంట్స్ తో సమావేశం నిర్వహించి వారిని పీ4 కు మార్గదర్శులుగా మార్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరటం జరిగింది.యాగంటి దుర్గారావు, శివ, దామంచర్ల శ్రీనివాసరావుల నేతృత్వంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ - 4 ఏర్పాటు ఆలోచనను చార్టెడ్ అకౌంటెంట్స్ అభినందించటం జరిగింది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.



అవకాశం ఉన్నంత వరకు విద్య, వైద్యంతో పాటు, ముఖ్యమైన అవసరాలు కావాల్సిన వారికి తీర్చే మార్గదర్శులుగా తయారవ్వాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో 20వేల బంగారు కుటుంబాలను గుర్తించామని, ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాలకు మార్గదర్శుల గుర్తింపు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# కిక్కే.. కిక్కు..!

**నేటిదినపత్రిక సూర్య, గుంటూరు /పల్నాడు.జిల్లా బ్యూరో :** జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇస్తారాజ్యంగా బెల్ట్ షాపుల నుంచి మద్యం వరదలై పారుతుంటే ఎమ్మెల్యేలకు తెలియదా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇక మద్యం షాపులో ఉన్న ప్రతి ఊర్లో ఆ షాపులే బార్లను తలపిస్తున్నాయి. మంచినీళ్లు దక్కని గ్రామాల్లో కూడా మద్యం విచ్చలవిడిగా దక్కుతోంది. ఏ పల్లెటూరికి వెళ్లినా మద్యం మత్తులో జోగుతున్న యువకులు దర్శనమిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులను బెల్టు షాపుల విషయమై ప్రశ్నిస్తే మాకు తెలియదు.. మాతో మీరు మాట్లాడవద్దు.. స్థానికులతో మాట్లాడండి.. అంటూ వితండవాదంతో కూడిన సమాధానం చెప్పి తప్పుకుంటున్నారు. ఒక అధికారి ఈ విషయమై విలేకరులు ఏమైనా అడగాలంటే ఎమ్మెల్యేలను అడగండి.. అంటూ ముక్తసరిగా సమాధానం చెప్పటం విశేషం. దీన్నిబట్టి చూస్తే ఈసారి జిల్లాలో, మద్యం, రేషన్, మట్టి మాఫియా అధికార కూటమి కొంప ముంచుతుందటంలో ఎలాంటి సందేహం లేదు.. మాకేంటి అనే ధీమాలో ఎమ్మెల్యేలు ఉంటే ప్రభుత్వం పుట్టి మునుగుతుంది......

అందుగలడు.. ఇందు లేడని.. సందేహము వలదు సర్వచక్రూపగతిన్.. ఎందెందు వెతికి చూచిన.. అందందే గలడు దానవాగ్రణి వింటే.. ఈ పద్యం ఎక్కడో విన్నట్టు ఉంది కదూ.. భక్త ప్రహ్లాద సినిమాలో హిరణ్యకశ్యపుడు తన కుమారుడైన భక్త ప్రహ్లాదుని ప్రశ్నించినప్పుడు నారాయణుని గురించి ప్రహ్లాదుడుచెప్పిన పద్యం ఇది. ఇప్పుడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్యం పరిస్థితి కూడా ఇదేవిధంగా తయారయింది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మద్యం వ్యాపారం ద్వారా లక్షలు కోట్ల రూపాయలు గడించిన మద్యం వ్యాపారులు ఈసారి కూడా అదే లాభాలు సంపాదించవచ్చని సంబరపడ్డారు. బ్రాందీ షాపుల కోసంఎగబడి మరీ టెండర్లు వేశారు. ప్రభుత్వం విధించిన అధిక మొత్తాన్ని చెల్లించారు. షాపులు మంజూరైన ఒక్కరోజులోనే బ్రాందీ షాపులను ఏర్పాటు చేసుకున్నారు. తీరా చూస్తే.. తాము ఆశించిన కమిషన్ అందకఉక్కిరి బిక్కిరి అవుతూ పల్లెల్లో బెల్ట్ షాపులకు తెర లేపారు. పల్లెపల్లెకు మద్యం చేరుస్తున్నారు. మారుమూల పల్లెలను సైతం కిక్కెక్కేలా చేస్తున్నారు. ఈ విషయంలో లంచాలతో ఎక్సైజ్ శాఖ కళ్లకు గంతలు కట్టారు. వారి పని వారు కానిచ్చేస్తూ ప్రభుత్వ మద్యం పాలసీకి అటు ఎక్సైజ్ అధికారులు బ్రాందీ షాపుల యజమానులు తూట్లు పొడుస్తున్నారు. నేటి వరకు ఇసుక ద్వారా చెడ్డ పేరు మూటగట్టుకున్న కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు ఊరూరా వెలిసిన బెల్ట్ షాపులతో గంపెడు చెడ్డ పేరును మూటగట్టుకునేలా చేస్తున్నారు.

**ఈ నేరం మాది కాదు.. వారిది..** బ్రాందీ షాపులను పెట్టుకున్నాం నాలుగు రూపాయలు సంపాదించవచ్చనుకున్నాం. కానీ మా పరిస్థితి తలకిందులైంది. అందుకే మేం బతకడానికిమా పని మేము చేస్తున్నాం. ఈ నేరం మాది కాదు..వారిది. అంటూ మద్యం షాపు యజమానులు ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబడుతున్నారు. గతంలో టీడీపీ అవలంబించిన మద్యం పాలసీ ప్రకారం లిక్కర్ వ్యాపారం లాబదాయకంగా ఉంటుందని భావించామని తీరా ప్రభుత్వం కమిషన్ తగ్గించడంతో తాము ఈ పరిస్థితికి అలవాటు పడాల్సి వచ్చిందని.. ఈ తప్పు మాది కాదు ప్రభుత్వానిదేనని ఎక్సైజ్ శాఖ కూడా ప్రభుత్వంలో భాగమేనని కొంతమంది లిక్కర్ వ్యాపారులు చెప్పకనే చెబుతున్నారు. బ్రాందీ షాపుల మంజూరులో ఒక్కొక్క షాపుకు దరఖాస్తు రుసుము రూ.2 లక్షలను కూడా లెక్కచేయకుండా కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు పెట్టారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేయబడిన సంఖ్య ప్రకారమే బ్రాందీ షాపులు మంజూరయ్యాయి. అంతే.. ఇక లాభాలు కుమ్మేయవచ్చని బ్రాందీ షాపుల యజమానులు ఒకే ఒక్క రోజులోనే హడావుడిగా షాపులను తెరిచేశారు. రోజువారి జరిగిన వ్యాపారంలో 20 శాతం లాభాలను సంపాదించి అనతి కాలంలోనే లక్షల రూపాయలు పోగేయవచ్చని ఆశపడ్డారు. ఈ క్రమంలో ఏడాదికి ఒక్కో షాపునకు 50 లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వం నిబంధన విధించింది. అయినా సరే.. దానిని మించి లాభం సంపాదించవచ్చని ఆశించిన మద్యం వ్యాపారులు ఆ తర్వాత తమకు వచ్చే కమిషన్ను చూసి కంగుతిన్నారు. ప్రభుత్వం కేవలం 9 శాతమే కమిషన్ ఇస్తున్నట్టు తెలిసి లబోదిబోమంటూ తలలు బాదుకున్నారు. ఈ ప్రకారం అయితే రోజుకు రూ.2 లక్షల వ్యాపారం జరిగినా వచ్చే లాభం రోజుకు 18 వేల రూపాయలు. నెల అంతా కలిపితే సరాసరిన ఐదు లక్షల 40 వేల రూపాయల లాభం ఉంటుంది. ఏడాదికి ఒక బ్రాందీ షాపు గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వానికి 50 లక్షల రూపాయలు చెల్లించాలి. ఈ ప్రకారం ఏడాదికి వచ్చే లాభం సుమారు ఇంచుమించుగా 65 లక్షల రూపాయలు ఉంటుంది. ఇందులో 50 లక్షలు ప్రభుత్వానికి చెల్లిస్తే మిగిలేది కేవలం 15 లక్షల రూపాయలు మాత్రమే. గాంధీ షాప్ దరఖాస్తులు రెండు లక్షల రూపాయల చెల్లించలేని కొందరు ఓ బ్రాందీ షాపుకు పదిమంది భాగస్వాములై దరఖాస్తులు వేశారు. ఈ ప్రకారం వాళ్ళ లాభం చూస్తే ఏడాది అంతా కలిపితే ఒక్కొక్కరికి ఒకటిన్నర లక్షల రూపాయలు మాత్రమే వస్తుంది. ఈ లెక్కలు రోజుకు రెండు లక్షల రూపాయల వ్యాపారం జరిగే షాపులకు మాత్రమే వర్తిస్తుంది. కానీ పట్టణాల్లో కాకుండా గ్రామీణ ప్రాంతాలైన మండల కేంద్రాల్లో ప్రస్తుతం ఒక్కొక్క షాపు 50 వేల నుంచి ఒకటిన్నర లక్ష రూపాయలకు మాత్రమే వ్యాపారం జరుగుతున్నట్టు మద్యం వ్యాపార వర్గాల సమాచారం. అంటే నూటికి 90% బ్రాందీ షాపులు రోజుకు 1.50 లక్షల రూపాయల వ్యాపారం జరిగేలా ఉన్నాయనితెలుపుతున్నారు. దీంతో తమకు నష్టాలు వాటిల్లుతాయని ఆందోళన చెందిన బ్రాందీ షాపుల యజమానులు రెండు నెలల తర్వాత తాము నష్టాల నుంచి గట్టెక్కే మార్గాలను ఎంచుకున్నారు. ఇంకేముంది బెల్ట్ షాపులు పెడితే తప్పపాము నష్టాల నుండి గట్టెక్కలేమని నిర్ణయించుకున్నారు. అంతే.. ఎక్సైజ్ శాఖ అధికారులను అమ్యామ్యాలతో వశపరచుకున్నారు.ఇక పల్లెలపై ప్రయాణం చేశారు. ప్రతి పల్లెలోనూ బెల్ట్ షాపులు ఉండేలాఏర్పాట్లు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తమకు అందే మాముళ్ళతో కళ్ళు మూసేసుకున్నారు. ఇంకేముంది..ప్రతి పల్లెలోనూ బెల్ట్ షాపులు అవతరించాయి.

**ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ శాఖ..!?**

మద్యం వ్యాపారంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మద్యం పాలసీని కాపాడాలనే ఆదేశాలు ఎక్సైజ్ శాఖకు పుష్కలంగా ఉన్నా.. బ్రాందీ షాపుల నుంచి అదనంగా వస్తున్న ఆదాయంతో ప్రభుత్వ మద్యం పాలసీకి అడుగడుగునా తూట్లు పడటానికి అధికారులే కారణమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తెలిసో తెలియకో.. మద్యం వ్యాపారంలో దిగిన కొంతమంది కొత్త వ్యాపారులను గట్టెక్కించడానికి ఎక్సైజ్ శాఖ కూడా కొంత సహకరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలలోని 14 నియోజకవర్గాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులకు అందే జీతాలు కన్నా.. లిక్కర్ షాపుల నుంచి వచ్చే మామూళ్ళ ఆదాయం రెట్టింపుగా ఉండడంతో కాస్త కళ్ళు మూసుకుంటే ఏమవుతుందిలే.. అని వారు రాజీ పడుతున్నారని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి అధిక లాభాలు ఆశించిన మద్యం వ్యాపారులు ప్రస్తుతం అందుతున్న కమీషన్లు తమనెక్కడ నష్టాల్లో తోచివేస్తాయానే ఆందోళన పడి బెల్టు షాపులకు తెరలేపడంతో బ్రాందీ షాపుల వ్యాపారాలు మూడు పూలు ఆరు కాయలుగా సాగుతున్నాయి.

**మద్యం దుకాణాలా..? బార్ లా..?** .. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పలు మద్యం దుకాణాల నిర్వాహకులు వైన్ షాపుల వద్ద అనధికారిక పర్మిట్ రూములను ఏర్పాటు చేశారు. ఆయా దుకాణాల్లో మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు దుకాణ నిర్వాహకులు ఏర్పాటు చేసిన రూములలో మద్యం సేవిస్తున్నారు. ఇది అందరికీ కనిపిస్తున్న బహిరంగ రహస్యం. అయితే ఎక్సైజ్ అధికారులకు మాత్రం ఇదంతా కనిపించడం లేదు. మద్యం దుకాణాల నిర్వాహకులు అందించే మామూళ్ల మత్తులో ఉండడంతోనే ఆ అధికారులకు సిట్టింగ్ రూములు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇవి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎక్సైజ్ మద్యం దుకాణాలా..? లేక బార్లా..? అని ప్రశ్నిస్తున్నారు. పల్నాడు, గుంటూరు జిల్లాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అనేక దుకాణాల వద్ద సిట్టింగ్ రూములు ఏర్పాటు చేశారు. దీంతో కొన్ని చోట్ల గొడవలు కూడా జరుగుతున్నాయి.

# రేపటి నుండే ఆస్తులకు ఆటో మ్యూటేషన్




**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 1 నుండి ఆస్తులకు ఆటో మ్యూటేషన్ అమలు చేయనున్నదని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తులకు ఆటో మ్యూటేషన్ ని ఆగస్ట్ 1 నుండి రాష్ట్రంలోని 17 కార్పోరేషన్లలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ విధానాన్ని ఇప్పటికే విజయవాడలో అమలుచేయగా అక్కడ సత్ఫలితాలు రావడంతో రాష్ట్రంలోని 17 కార్పొరేషన్లలోనూ ఆగస్ట్ ఒకటి నుంచి ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆస్తులకు ఆటో మ్యుటేషన్ విధానంతో రిజిస్టేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి కావటంతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల మ్యుటేషన్ (ఆస్తుల బదలాయింపు) కోసం, ఆస్తులు కొనుగోలు చేసిన తర్వాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టేషన్ చేసుకున్న అనంతరం కార్పొరేషన్ ఆఫీసులో ఇంటి పన్ను, కుళాయి పన్నుపేరు మార్పు కోసం మ్యుటేషన్ ఫీజుగా చలానా చెల్లించి, వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సచివాలయంలో డాక్యుమెంట్లు పొందుపరచిన అనంతరం, ఆర్ఐ, ఆర్వో లాగిన్, ఆ తర్వాత కమిషనర్ లాగిన్ వద్దకు దరఖాస్తు చేరుతుందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కావటానికి చాలా సమయం పడుతుందని, ప్రస్తుతం అమలు చేయనున్నఆటో మ్యుటేషన్ విధానంతో కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని, ఆస్తుల కొనుగోలు తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలోనే రిజిస్ట్రార్ ఆఫీసులోనే మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. దీని వలన సమయం ఆదా కావటంతో పాటుగా కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరగాల్సిన పని ఉండదని తెలిపారు.

# రద్దు చేస్తానన్న జీవోలపై మంత్రి లోకేష్ క్లారిటీ ఇవ్వాలి.. డాక్టర్ అశోక్ కుమార్




పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: యువగళం పాదయాత్రలో జీవో నెంబర్ 107, 108 లను రద్దు చేస్తానని నారా లోకేష్ చెప్పారని ఇచ్చిన ఆ హామీ పై మంత్రి లోకేష్ క్లారిటీ ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం విడుదల చేసిన వీడియోలో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేశారని అందులో 5 మెడికల్ కాలేజీలను అప్పట్లో వెంటనే ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. మెడికల్ సీట్లకు సంబంధించిన ఫీజులను మెడికల్ కాలేజీ డెవలప్మెంట్ కోసం డైరెక్ట్ గా హెల్త్ అండ్ ఫ్యామిలీ అకౌంట్ కి డిపాజిట్ అయ్యేలా ఆనాటి వైసిపి ప్రభుత్వం జీవో జారీ చేసిందని చెప్పుకొచ్చారు. యువగళం పాదయాత్రలో 100 రోజుల్లో ఆ జీవో ను రద్దు చేస్తామన్నా లోకేష్ నేటికీ ఆ దిశగా ఆలోచించకపోవడం విడ్డురమన్నారు. ఇప్పుడు ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని ఇప్పటికైనా లోకేష్ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే బేషరతుగా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి లోకేష్ క్షమాపణ చెప్పాలని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం వైద్య, విద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత



**తెనాలి, మేజర్ న్యూస్ :** వైద్య, విద్య రంగాలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతలు కేటాయించిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఎవరికైనా వైద్యం అందలేదన్న భావం లేకుండా వైద్యం అందించేందుకు నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 8.14 లక్షల చెక్కులను ఆయన బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు పంటల బీమా చేయించుకోవాలి



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :**

మండలంలోని జగ్గాపురం,జాలాదిలో పునర్వ్యవస్థీకరింపబడిన వాతావరణాధిత పంటల భీమా పథకం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై మండల వ్యవసాయ అధికారి, ఏ. హరి ప్రసాద్ నిర్వహించినటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పంటల సాగు చేసే రైతులు భీమా చేయించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా ద్వారా వాతావరణంలో వచ్చే మార్పులతో పంట నష్టం వాటిల్లితే రైతులను ఆదుకొనుటకు పునర్వ్యస్తికరింపబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం,ఖరీఫ్ 2025 నుంచి అమలు చేస్తుంది అన్నారు. మండలంలో పత్తి పంటను సాగు చేసే రైతులు ఎకరాకు రూ. 1900 ప్రీమియం చెల్లించి బీమా చేసుకోవాలి అన్నారు. పంట నష్టం కలిగినట్లయితే బీమా మొత్తం రూ. 38000 పొందవచ్చు అన్నారు. వ్యవసాయ రుణం పొందిన రైతులు బ్యాంకు శాఖ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చని, వ్యవసాయ రుణం పొందని రైతులు దగ్గర్లోని కామన్ సర్వీస్ సెంటర్, మీ సేవ, రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి భీమా చేసుకోవాలన్నారు. భీమా ప్రీమియం చెల్లింపుకు 31 తేదీ వరకు గడువు ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పొగాకు పంటను అసలు వేయొద్దని రైతులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా పప్పు ధాన్యాలు, ఎండుమిరప పంటకు 31వ తేదీ వరకు, వరి సాగు చేసే రైతులు ఆగస్టు 15 లోపు ప్రీమియం చెల్లించాలన్నారు. పప్పు ధాన్యాలకు ప్రీమియం ఎకరాకు రూ. 40 చెల్లించి బీమా మొత్తం రూ. 20,000 అదేవిధంగా ఎండుమిరపకు రూ. 360 చెల్లించి బీమా మొత్తం రూ. 90000 పొందవచ్చు అని అన్నారు,వారికి ఎగరాకు రూ. 80 చెల్లించి రూపాయలు రూ. 40 బీమా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జీవన్ నాయక్, ప్రసన్నకుమార్, వ్యవసాయ సహాయకులు విష్ణు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పామాయిల్, ఉద్యానపంటలతో రెట్టింపు ఆదాయాలు : చీఫ్ విప్ జీవీ

**–మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ**



**వినుకొండ, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని పామాయిల్, ఉద్యాన పంటలతో రెట్టింపు ఆదాయాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రతి ఎకరాకు రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు ఆదాయంతో మెరుగైన గిట్టుబాటు ధరలు ఇచ్చే పామాయిల్ సాగుని అందిపుచ్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ పంటలో చిన్న రైతులకు రూ. 57వేల సాయం అందుతుందని, 90శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ సామాగ్రి ఇస్తున్నారని, మొక్కలు ఉచితంగా అందిస్తున్నారని, ఎరువులు వేసేందుకు, గుంతలు తీసేందుకు కూడా ప్రభుత్వమే డబ్బులు ఇస్తోందన్నారు. వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, ముప్పాళ్లలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ ప్రోగ్రాం, రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధికారులు పామాయిల్ సాగు పద్ధతు లు, తెగుళ్ల నివారణ, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ పామాయిల్ తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి అందిస్తుందని తెలిపారు. వరి సాగుతో ఆదాయం తక్కువ ఉంటున్న నేపథ్యంలో రైతుల తలసరి ఆదాయం పెంచేందుకు పామాయిల్, ఉద్యానపంటల సాగు ఎంతో అవసరమన్నారు. ఏలూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో పామాయిల్ అత్యధికంగా సాగు అవుతోందన్న ఆయన పల్నాడు జిల్లా కూడా ఆ జాబితాలో ముందు వరసలో నిలవాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యధికంగా పామాయిల్ ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. పల్నాడు ప్రాంతంలోనూ పామాయిల్ సాగుకు ఎంతో అనుకూలమైన నేలలు ఉన్నట్లు తెలిపారు. ఈపూరు మండలం మొత్తం వాటిని ప్రోత్సహిస్తామన్నారు. పామాయిల్ సాగుకు ముందుకు వచ్చిన రైతులు అందరికీ అభినందనలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం చంద్రబాబుతోనే...**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ యాత్ర ఎంతో విజయవంతమైందన్న జీవీ ఆ ఒప్పందాల ద్వారా అమరావతి, విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున పరిశ్రమలు, వేలాదిమందికి ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రతిష్ఠ, ప్రజల ఆదాయం, పరిశ్రమలు అన్ని కూల్చడం తప్ప ఇలా







నిలబెట్టడం సాధ్యం కాలేదని ఎద్దేవా చేశారు . ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి బలంగా నిలబెట్టాలన్న సీఎం చంద్రబాబు ప్రయత్నాలకు దేశ విదేశాల నుంచి మద్దతు లభిస్తోందని, సింగపూర్ పర్యటన సానుకూల ఫలితాలే అందుకు నిదర్శనమన్నారు. సులభతర వాణిజ్యంలో జగన్ రాష్ట్రాన్ని 19వ స్థానానికి పడేస్తే చంద్రబాబు 4వ స్థానానికి తీసుకుని వచ్చారని, ఆ కృషి, నమ్మకాన్ని గుర్తిస్తునే వివిధ కంపెనీలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. ఏపీ బ్రాండ్ బిల్డింగ్‌కు ఇది ఆరంభం మాత్రమే అన్న జీవీ భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు, పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ నంబర్–1గా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పి ఫోర్ కార్యక్రమం అమలుపై అవగాహన సమావేశం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం పి4 కార్యక్రమం అమలు పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని దుగ్గిరాల, మంచికలపూడి, మోరంపూడి చింతలపూడి, పెనుమూలి గ్రామాలకు చెందిన మార్గ దర్శకులతో సమావే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశమునకు మంగళగిరి నియోజకవర్గ ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ ప్రసాద్, ఎంపీపీ షేక్. జబీన్, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ,సర్పంచ్ బి. ఖుషి భాయ్, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ,గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళశ్రీకృష్ణ ప్రసాద్ ,వై .కోటేశ్వరరావు ,అడపా వెంకటరావు, పి. శ్రీనివాసరావు ,జంపాల కృష్ణకుమారి, గద్దె వాసు, ఎర్రమాసు మృత్యుంజయరావు, పంచాయతీ కార్యదర్శి కె. వివేకానంద ,సచివాలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు..






# కొలకలూరు మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతాం : మంత్రి నాదెండ్ల

**తెనాలి, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో వ్యాధులు, జ్వరాలు వ్యాపించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తెనాలి నియోజకవర్గం కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టినట్లు రాష్ట్ర ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒక రోజు పూర్తిగా పారిశుధ్య నిర్వహణకు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కొలకలూరులో మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బీసీ కాలనీ లోని సైడ్ డ్రైన్ లు పరిశీలించి తక్షణమే పారిశుధ్యం మెరుగుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటు అప్పుడుకి అప్పుడే సమస్య పరిష్కారానికి అధికారులకి ఆదేశాలు జారీ చేశారు. బీసీ కాలనీని రోల్ మోడల్ గా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో ఇక్కడ సిసి రోడ్ల నిర్మాణం పూర్తవగా, డ్రైనేజీ నిర్మాణం పూర్తి కాకపోవడం సమస్యగా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా రూపొందించి, పంచాయతీరాజ్ శాఖ సహకారంతో నిధులు సమీకరించి, డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడతామని, కొలకలూరు వంటి పెద్ద పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఇంటి ముందు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



గ్రామాల్లో చిన్నచిన్న మనస్పర్థలు, సమస్యల కారణంగా కాలవల్లో నీటిపారుదలకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఆయన వెంట పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# యడ్ల వెంకట్రావు భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పలువురు రాజకీయ నాయకులు

**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంనకు చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు యడ్ల వెంకటరావు భౌతిక దేహాన్ని బుధవారం పలువురు రాజకీయ నాయకులు సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు . వెంకటరావు భౌతికకాయం పై పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాలుస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్,మాజీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్న. పనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రవాస భారతీయులు డాక్టర్ య డ్ల హేమ ప్రసాద్, బయోఫర్ అధినేత రంగశెట్టి జగదీష్ బాబు, మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి ,ఎంపీపీ షేక్ జబీన్ , శ్రీ అనిత, గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం. రంగిచెట్టి , రమేష్, మంగళగిరి. యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మాజీఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , పెదపాలెం గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ , కొరిటాల సురేష్ ,దొంతి రెడ్డి వేమారెడ్డి, మున్నంగి గోపిరెడ్డి, బుర్ర ముక్కు వేణుగోపాల్ రెడ్డి ,గోరంట్ల పున్నయ్య చౌదరి ,వివేకానంద రెడ్డి, మాజీ ఎంపీపీ



చల్లపల్లి భారతీదేవి ,బోళ్ళ శ్రీనివాసరెడ్డి ,శృంగారపాటి రత్నం ,ధనుంజయ., బొద్దులూరు సాంబశివరావు , గ్రామస్తులు, అభిమానులు ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెమలిపురిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కన్నా

**రాజుపాలెం మేజర్ న్యూస్:** ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి, పథకాల గురించి తెలుసుకున్న కన్నా, ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై అధికారులు దృష్టి పెట్టాలని,ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏ కష్టం రాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు అని, సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు స్వయంగా వివరించిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ,ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసు కొని,వాటిని మై టిడిపి యాప్‌లో స్వయంగా నమోదు చేసిన, వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు,గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికీ ఇస్తామని చెప్పి మోసం చేసి ఒకరికే పరిమితం చేశారని,కూటమి ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా, పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం,రానున్న రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలోనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని కన్నా లక్ష్మీనారాయణ



తెలిపారు, నెమలిపురి గ్రామంలోని రైతులకు సబ్సిడీ ద్వారా వచ్చిన డ్రోన్ అందజేశారు, అదేవిధంగా రైతులకు సబ్సిడీ ద్వారా కందులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అధికారికంగా ఎదగాలంటే ఎస్సీ, ఎస్టీలతో పయనించాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆర్య వైశ్యులు అధికారం దిశగా ఎదగాలంటే ఎస్సీ, ఎస్టీలను కలుపుకొని పయనించాలని, వీరందతోనే అధికార, ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని లోక్ జనశక్తి (రామ్ విలాస్) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు. విజయవాడ నుంచి పిడుగురాళ్ల వెళ్తూ మార్గం మధ్యలో బుధవారం సత్తెనపల్లిలో కాసేపు ఆగిన ఆయన ఆర్యవైశ్యలతో, నాయకులతో మాట్లాడారు. అగ్రవర్ణాల పార్టీలలో వైశ్యులు పనిచేయటం వృధా ప్రయాసని, రాజకీయంగా ఎదగాలంటే ఆణగారిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ లతో కలిసి వెళ్తేనే రాజ్యాధికారం దిశగా పయనిస్తారని ఆయన చెప్పారు. ప్రస్తుత అధికార, ప్రతిపక్ష పార్టీలకు కూడా ఆయా వర్గాలే అండని, వైశ్యులు కూడా వీరితో కలసి రాజకీయంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. విజ్ఞులైన వైశ్యులు ఈ విషయాన్ని గమనించి వీరిని కలుపుకొని పయనించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ తీసుకురావటానికి ప్రధాన పాత్ర పోషించింది రామ్ విలాస్ పాశ్వన్ అని చెప్పారు. ఆ చట్టం రాక ముందు వచ్చిన తరువాత ఆయా వర్గాల్లో ఆత్మ ధైర్యం పెరిగిందన్నారు. అలాగే పాశ్వన్ వలనే అగ్రవర్ణాల్లో పేదలకు ఈబీసీ కోటాలో పది శాతం రిజర్వేషన్ వచ్చిందన్నారు. అటు బహుజనులకు, ఇటు అగ్రవర్ణాల పేదలకు అండగా ఉంటున్న పార్టీ, నాయకుడు లోక్ జనశక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు, మంత్రివర్యులు చిరాగ్ పాశ్వన్ అని చెప్పారు. తొలుత రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ వాసవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, నాయకులు మహంకాళి వెంకటరావు, కారుమంచి గంగరాజు, ఆర్యవైశ్య నాయకులు మాజీ మున్సిపల్ వైస్- చైర్మన్ ఆతుకూరి



నాగేశ్వరరావు, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘము అద్యక్షులు బచ్చు వెంకటేశ్వర్లు (కొండలు), పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, పోతుగంటి నరసింహారావు, నోముల వెంకటరమణ, కనమర్లపూడి సుబ్బారావు, నారాయణ శ్రీనివాసరావు, చిలకల శ్రీనివాసరావు, కాకరపర్తి సుబ్రమణ్యం , లఘుమవరపు రమేష్, దేవరశెట్టి సైదారావు, బాలనాగు శివ కోటేశ్వరరావు, కుంచనపల్లి శ్రీనివాసరావు, కటకం నరసింహరావు పాల్గొన్నారు.

# శేషగిరి కుటుంబానికి అండగా ఉంటాం..!

**- యువ నాయకులు గౌతమ్ జూలకంటి**

**రెంటచింతల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పోలింగ్ బూత్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేసిన యోధుడు దివంగత నంబూరి శేషగిరిరావు కుంటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ జూలకంటి హామీ ఇచ్చారు. బుధవారం మండలం లోని పాలువాయి గేటు గ్రామంలో జరిగిన శేషగిరి దశదిన కర్మకాండ కార్యక్రమంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి, తనయుడు గౌతమ్ రెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా శేషగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శేషగిరి భార్య కృష్ణవేణి, కుమారుడు దత్తసాయి, కుమార్తె జోష్నాలను పరామర్శించి, ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ.. శేషగిరి అకాల మరణం పార్టీకి ఎవరు పూడ్చలేని లోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే తీసుకెళ్లారన్నారు. త్వరలో నేరుగా చంద్రబాబు నాయుడుతో భేటి ఏర్పాటు చేసి.., కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం



**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం మధ్యాహ్నం ప్రత్తిపాడు ఎఎంసీ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన స్థానిక రామాంజనేయులు సమక్షంలో మార్కెటింగ్ శాఖ సిబ్బంది వారిచే ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయించారు. చైర్మన్ గా బి అమరేశ్వరి, వైస్ చైర్మన్ గా శివ వరప్రసాద్, డైరెక్టర్ లుగా చాగంటి సత్య హర్ష, ఉపేంద్రరావు, కృష్ణారెడ్డి, కే నాగమణి మిగిలిన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ రైతులకు మేలు కార్యక్రమం లో ముందుడాలని, ఇది రైతు మరియు ప్రజా ప్రభుత్వం అని వారికి తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి మాకినేని పెద రత్తయ్య,కూటమి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య, గాదె వెంకటేశ్వర రావు, చెరుకూరి తిరుపతి రావు, నర్రా బాలకృష్ణ, గింజుపల్లి, కుర్రి సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్ గా గద్దె అప్పారావు ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

సత్తెనపల్లి మేజర్ న్యూస్: మండలంలోని గుడిపూడి గ్రామంలో గుడిపూడి పిఏసిఎస్ చైర్మన్ గా గద్దె అప్పారావు, మెంబెర్ లుగా శ్రీ పురం మరియదాసు, గుంటుపల్లి బొల్లయ్య ల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సొసైటీలను గ్రామీణ అభివృద్ధిలో కో-ఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని , కొత్తగా నియమితులు, సమగ్ర అభివృద్ధి కృషి చేయాలని స్థానిక శాసనసభ్యులు కన్నా. చైర్మన్ గద్దె అప్పారావు మాట్లాడుతూ సొసైటీలో ఎటువంటి బకాయిలు లేకుండా, అభివృద్ధి పదంలో నడిపిస్తామని, నాకు ఈ బాధ్యతను అప్పగించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణకి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొత్తగా నియమితులైన సొసైటీ ప్రతినిధులు సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి అని తెలిపారుబి సొసైటీలో బకాయిలు త్వరగా చెల్లించేలా చూసి అభివృద్ధి పథంలో నడిపించమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పట్టణ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే “యరపతినేని”



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో చందోలు రామకృష్ణారావు, వెంకట సుశీల మనవడు సిద్ధార్థ్ శుభన్ – మనవరాలు శక్తి స్త్రీ (డాక్టర్ చందోలు సతీష్ బాబు – శ్వేత కుమారుడు, కుమార్తె) ల నూతన వస్త్రాలంకరణ వేడుకకు గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ శుభన్, శక్తి స్త్రీలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆశీం–ర్వదించారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు



**తెనాలి, మేజర్ న్యూస్ :** నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని త్రీ టౌన్ సీఐ రమేష్ బాబు పేర్కొన్నారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఎరువులు, పురుగు మందుల వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు అవసరాలను ఆసరాగా చేసుకుని మోసం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మాలని సూచించారు. వ్యాపారులు నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే అమ్మకం చేయాలని సూచించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి సుధీర్ బాబు ఉన్నారు.

## మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరం మానవ అక్రమ రవాణా

**– డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**



**మంగళగిరి,మేజర్ న్యూస్:** మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరం మానవ అక్రమ రవాణా అని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంగళగిరి లోని డీజీపీ కార్యాలయంలో “మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం – దోపిడీని అంతం చేయండి” అనే నినాదంతో కూడిన పోస్టర్ ను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హ్యూమన్ ట్రాఫికింగ్ కు పాల్పడే వారి పట్ల ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తుల స్వేచ్ఛను, హక్కులను, మానవతా విలువలను హరించే అతి ఘోరమైన నేరంగా పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూలై 30వ తేదీని “ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా” జరుపుకుంటారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. మానవ అక్రమ రవాణా బాధితుల హక్కుల పరిరక్షణ కొరకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ లో ఒక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విభాగం భద్రతే ప్రధాన అంశంగా పనిచేస్తూ, చట్టాలను కఠినంగా అమలు చేస్తూ, అక్రమ రవాణాదారులకు, వారికి సహకరించే వారికి కఠిన శిక్షలు పడేలా చేయడం ద్వారా వారి నెట్–వర్క్ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా మహిళలు మరియు బాలల అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని, అక్రమ రవాణా నిర్వహించే వారిని జవాబుదారీ చేయడం, అక్రమ రవాణా బాధితులకు రక్షణ, నష్టపరిహారం, పునరావాసంతో పాటుగా వారికి తగిన న్యాయం అందించేందుకు కలసికట్టుగా కృషి చేయాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ యంత్రాంగానికి సూచించారు. ఇటీవల గుంటూరు జిల్లా పరిధిలో పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నం. 169/2020కు సంబంధించిన మానవ అక్రమ రవాణా కేసులో ముద్దాయికి న్యాయస్థానం జీవిత ఖైదు మరియు రూ. 10 వేల రూపాయల జరిమానా విధించటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లా, ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో “హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ సెక్సువల్ ఎక్స్ ప్లాయిటేషన్” కేసులో ముద్దాయికి న్యాయస్థానం ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ 5 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 112 నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా లేదా “శక్తి యాప్” లో “ఇల్లీగల్ యాక్టివిటీస్ బటన్” ప్రెస్ చేయడం ద్వారా లేదా శక్తి WhatsApp నంబర్ 79934 85111 డయల్ చేయడం ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీజీపీ ఎన్. మధుసూదన రెడ్డి, ఇంచార్జ్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ బి. రాజకుమారి, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీ ఎన్. శ్రీదేవిరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి









**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం కింద జిల్లాలో లక్ష మంది రైతులు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎన్ నాగలక్ష్మి అన్నారు. దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో రైతు సేవ కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ సందర్శించారు. సేవా కేంద్రంలో ఉన్న కిసాన్ డ్రోన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. రైతులు చేస్తున్న ఈ కేవైసీని పరిశీలించారు. తదనంతరం రైతులతో కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో రైతులు పేర్లు ఉన్నప్పటికీ జిల్లాలో 4300 మంది రైతులు ఈ కేవైసీ చేయించుకోలేదని అన్నారు. కేంద్రాల్లో నెలాఖరులోపు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఫసల్ బీమా యోజన పథకం ద్వారా కౌలు రైతులు, రైతులు ,కార్డులు ఉన్నవారు బ్యాంకులలో రుణాలు పొందవచ్చునని తెలిపారు. వరి సాగుచేస్తున్న రైతులు పంటను ఇన్సూరెన్స్ చేసుకుని ప్రీమియం చెల్లించుకోవడానికి ఆగస్టు 15 వం–కు అవకాశం ఉందన్నారు. పంటలకు ఇన్సూరెన్స్ చేసినట్లయితే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పంట నష్టపోయినట్లయితే ఇన్సూరెన్స్ వర్తిస్తుందని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జె డి. ఏ .నాగేశ్వరరావు, పిడి కెవి ప్రసాద్, సిపిఓ శేష శ్రీ, తహసీల్దార్ ఐ. సునీత ,వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఎంపీపీ షేక్ జబీన్, సర్పంచి చిలువూరు మాణిక్యం ,ఎంపిటిసి మరియమ్మ ,పంచాయతీ కార్యదర్శి శరత్ ,విఆర్ఓ బాబురావు ,ఏపీఎం సురేష్ బాబు, ఏపీఓ మధుబాల ,ఏఈలు జి. సుబ్బారావు, వేణుగోపాలస్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .తదుపరి కలెక్టర్ ఎం నాగలక్ష్మినీ గ్రామ సర్పంచ్, ఎంపీపీ. ఎంపీటీసీ లుశాలువాతో ఘనంగా సన్మానించి బొకేలను అందజేశారు.

## సమాజ సేవకు ప్రతిఒక్కరూ పునరంకితం అవ్వాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**– పీ – 4 గురించి అవగాహన సదస్సు నిర్వహించిన ఎమ్మెల్యే**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం అవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం వివిధ ప్రైవేట్, కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి తన క్యాంపు కార్యాలయంలో పీ – 4 గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... దేశంలో ఏంతో మంది పాలకులు మారిన కూడా పేదరికాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించలేకపోయారని, పేదరికం లేని సమాజము వలన అసమానతలు తగ్గుతాయిని, చంద్రబాబు భావించి పీ – 4 అనే కార్యక్రమానికి నాంది పలికారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దీని కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, సమాజంలో మార్పు తీసుకొచ్చే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని, అటువంటి వ్యక్తులు ముందుకు వస్తే, మార్పు ఖాయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక బ్రహ్మాండమైన ఆలోచనతో ముందుకు వచ్చారని, రాష్ట్రంలో పేదరికం నిర్మూలించి, ప్రతి ఒక్కరిని ఆర్థికముగా బలోపేతం చేయాలని లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇప్పటికే అనేక రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి పీ – 4 లక్ష్యాలను వివరించామని, చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని, ఉపాధ్యాయులుగా మీరు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, మీ పాఠశాలల, కళాశాలకు వచ్చే బంగారు కుటుంబాల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థికంగా సహాయం, విద్యాపరంగా సహాయం అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు మాట్లాడుతూ... ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసి, విజ్ఞప్తి కి తాము వివిధ రూపాల్లో బంగారు కుటుంబాలకు సహాయం అందించటానికి సిద్ధంగా ఉన్నామని, పేద విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొంటూ, కుటుంబాలను దత్తత తీసుకుంటూ, మార్గదర్శులుగా తమ పేర్లను పీ– 4 వెబ్ సైట్ లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఓబులేసు, యాగంటి దుర్గా రావు, అంజయ్య మరియు వివిధ పాఠశాల, కళాశాల యాజమాన్యం, వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ డీఎస్ఎన్ శర్మ 5వ వర్ధంతి సభ తాడేపల్లి లో బుధవారం మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంగళగిరి సిటీ న్యూస్ చీఫ్ ఎడిటర్ కొలికపూడి రూపస్,రోటరీ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, డాక్టర్ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పాల్గొని డిఎస్ఎన్ శర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొలికపూడి రూపస మాట్లాడుతూ వైద్య వృత్తిలో అనేక సేవలు అందించిన డాక్టర్ శర్మను గుర్తుపెట్టుకోవడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ డీఎస్ఎన్ శర్మ వర్ధంతి సందర్భంగా ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థులకు మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు ఐదుగురు వైద్యవిద్యార్థులకు సుమారు రూ. 50వేల విలువైన టెస్ట్ బుక్స్ అందచేయటం అభినందనీయమని అన్నారు. డాక్టర్ అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు డాక్టర్ శర్మను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కంచర్ల కాశయ్య మాట్లాడుతూ మారుతి ఫౌండేషన్ ద్వారా జంగాల సాంబశివరావు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. జంగాల సాంబశివరావు ఎంబిబిఎస్ రెండోవ సంవత్సరం చదివే విద్యార్థులకు టెస్ట్ బుక్స్ ఇవ్వడం అభినందనియమని అన్నారు. మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో ప్రజా వైద్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శర్మ కొవిడ్ సమయంలో ప్రజాసేవలోనే చనిపోయారని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మారుతి ఫౌండేషన్ ద్వారా ఎంబీబీఎస్ చదువుతున్న వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ బుక్స్ అందజేస్తున్నట్లు తెలిపారు. నేడు ఎంటీఎంసీ పరిధిలోని నిరుపేద వైద్య విద్యార్థులకు ఉచితంగా టెస్ట్ బుక్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారుతి ఫౌండేషన్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎ ద్వారా మహిళలకు ఉచిత న్యాయ సహాయం

**– ప్రముఖ న్యాయవాది కోనేరు లాస్య ప్రియ**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** వడ్డేశ్వరం కెఎల్ యూ డీమ్డ్ యూనివర్శిటీలో ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్, కెఎల్ న్యాయ కళాశాల సంయుక్త అద్వర్యంలో మహిళలు న్యాయ సహాయం పొందే హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది కోనేరు లాస్య ప్రియ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించే క్రమంలో న్యాయ సహాయం పొందే హక్కు మూల స్తంభమని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు గృహ హింస నుండి పని ప్రదేశాలలో వివక్ష, చట్టపరమైన, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో, ఉచిత న్యాయ సహాయం అనే హామీ సాధికారత, రక్షణకు శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎ కింద గుర్తించబడిన ఉచిత న్యాయ సహాయం హక్కు ప్రతి పౌరుడు, వారి సామాజిక–ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా, న్యాయం పొందగలిగేలా రూపొందించబడిందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక కళంకం వంటి బహుళ అడ్డంకులను తరచుగా ఎదుర్కొనే మహిళలకు, ఈ హక్కు జీవనాధారంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ కె. రాజశేఖరరావు, డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్. ఎస్. ప్రసాద్, ఉమెన్ డెవలెఫ్ మెంట్ సెల్ కన్వీనర్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూత్ రమ్య,ప్యాకల్టీ కన్వీనర్ మెగా ఊజా తదితరులు పాల్గొన్నారు.

# కాకాని శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము పెదకాకానిలో బుధవారం ఉదయం ఆలయ ప్రాంగణములో ఉన్న కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా సహాయ కమిషనర్ మరియు జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి సైదమ్మబాయి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. బుధవారం ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 120 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.64,92,250/-లు, అన్న ప్రసాదం హుండీ ఆదాయం రూ.3,13,782 /-లు, బంగారం-63.5గ్రాములు, వెండి-795గ్రాములు, విదేశీ కరెన్సీ623 అమెరికన్ డాలర్లు ఆదాయము వచ్చినదని దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, కెనరా బ్యాంక్ సిబ్బంది, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు.

## ప్రజారోగ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

**– నగర కమిషనర్ వెల్లడి**

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

ప్రజారోగ్యం కాపాడే ప్రజారోగ్య కార్మికులకు ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటిసి ఎంఎస్కే, ఫినిష్‌సొసైటీ ఆధ్వర్యంలో ప్రజారోగ్య కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కు కమిషనర్ ఆదేశాల మేరకు జిఎంసి తరుపున హాజరైన డిప్యూటీ కమిషనర్, ఇంచార్జి సిఎంఒహెచ్ టి.వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ నిత్యం వ్యర్ధాలు తొలగింపు వంటి విధుల్లో ఉండే కార్మికులకు ఆరోగ్య సమస్యలు కూడా అధికంగానే వస్తుంటాయని, వారికి ఐటిసి ఎంఎస్కే, ఫినిష్ సొసైటీ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్మికులు కూడా క్యాంప్ ల్లో తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకొని, వైద్యులు సూచించిన విధంగా ఏమైనా మెడిసిన్లు తీసుకోవాలని సూచించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ సైదులు చౌదరి మాట్లాడుతూ కార్మికులకు తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఉపయోగాలు లభించే కేంద్ర భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కార్మికులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐటిసి ఎంఎస్కే, ఫినిష్‌సొసైటీ మేనేజర్ కే.నారాయణ, డాక్టర్ షేక్ అమిదా, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

**– లక్ష్మీనారాయణకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పల్నాడు జిల్లాకు చెందిన పార్టీ నాయకుడు గుత్తా లక్ష్మీనారాయణ బుధవారం కలిశారు. సామాజిక వర్గం పేరిట ఆయన్ని టీడీపీ గుండాలు ఓవైపు.. మరోవైపు పోలీసులు సైతం వేధించగా.. భరించలేక ఆత్మహత్యాయత్నం చేశారు. అయితే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారాయన. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం పెదనెమలిపురికి చెందిన గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని. అయితే ఆ పార్టీలో కొనసాగడం జీర్ణించుకోలేక పోతున్న పెదనెమలిపురి టీడీపీ నాయకులు, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆయనను తీవ్రంగా వేధించడంతో పాటు, ఒకసారి దాడి చేసి చేయి కూడా విరగ్గొట్టారు. ఇదే విషయాన్ని ఆయన జగన్‌కు తెలిపారు. మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్డిలకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారని, దీంతో తీవ్ర మనస్థాపం చెందిన తాను, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించానని చెప్పారు. దీర్ఘకాల చికిత్స అనంతరం కాస్త కోలుకున్నాకే జగన్‌ను కలిసేందుకు వచ్చానని చెప్పారాయన. లక్ష్మీనారాయణ యోగక్షేమాలు విచారించిన వైఎస్ జగన్.. ఆయనకు ధైర్యం చెప్పారు. ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 24వ వార్డుకు చెందిన నల్లమోలు శివనాగేశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 31,278 ల చెక్కును, టిప్పర్లబజార్‌కు చెందిన భవాని సరస్వతికి రూ. 1,23,478ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వాసా పద్మ, షేక్ రియాజ్, గంజి చంద్రశేఖర్, గుంటి నాగరాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, మున్నంగి శివ శేషగిరి రావు, ఆకురాతి నాగేంద్ర, షేక్ నజీర్, షేక్ అన్వార్, షేక్ ఫిరోజ్, జనసేన నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం పాలకవర్గానికి 5 నామినేషన్లు దాఖలు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు నేడు 5 నామినేషన్లు వచ్చాయని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ నిన్న 29 వ తేదీన విడుదల చేసిన ఎన్నికల షెడ్యులు ప్రకారం జూలై 30 నుండి ఆగష్టు 1 వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని తెలియచేశారు. ఈ సందర్భంగా బుధవారం జూలై 30 న 5 నామినేషన్లు వచ్చాయని వాటిలో వైస్ ప్రెసిడెంట్ కి 1 నామినేషన్, జాయింట్ సెక్రటరీకి 2 నామినేషన్లు, ఎక్జిక్యూటివ్ బాడిమెంబర్స్ కు 2 నామినేషన్లు వచ్చాయని తెలియచేశారు. రేపు 31 జూలై, ఆగష్టు 1న కూడా నామినేషన్లు వేయుటకు అవకాశం ఉన్నందున, ఎన్నికలలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన సభ్యులు నామినేషన్లు వేయవచ్చునని తెలియచేశారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సందర్భంగా బుధవారం ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణం లోని తిక్కన సమావేశ మందిరంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు ఆధ్వర్యంలో నెల్లూరు జోన్ పరిధిలో పని చేస్తున్న ఆర్టీసీ ప్రాంతీయ అధికారులు, ఆయా డిపో మేనేజర్ల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల రావు అధికారులకు, డిపో మేనేజర్లకు దశ, దిశ నిర్దేశించడంతో పాటు పలు సూచనలు జారీ చేశారు. ఈ క్రమంలో తిరుమల రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణం సందర్భంగా ప్రయాణ సమయం లో బస్సులు బ్రేక్ డౌన్ కాకుండా, క్రూ అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మెలగాలని, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆయన సిబ్బంది కి స్పష్టం చేశారు. సమావేశంలో ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, సి ఎఫ్. సురేష్ రెడ్డి, నెల్లూరు జోన్ డిపో మేనేజర్లు, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవులూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

**గుంటూరు,, మేజర్ న్యూస్ :**





హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వారిచే బుధవారం మంగళగిరి–తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి నవులూరులోని పాత వాటర్ ట్యాంక్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందిస్తున్న హాసిని మల్టీ స్పెషాలిటీ కంటి వైద్యశాల వైద్య బృందాన్ని అభినందించారు. ఈ బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని రకాల కంటి సమస్యలకు ఉచితంగా కంప్యూటర్ పై పరీక్షించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. శుక్లాలు, కంటి పొర ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్ రావు యాదవ్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారథి, గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, పొన్నం శ్రీనివాసరావు, నాగేశ్వరావు, వైలా రవి, పేరుబోయిన వెంకటేశ్వరావు, సుబ్బానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని హత్యచేసిన ముద్దాయికి జీవిత ఖైది



ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** గొట్టిపాటి కాంతారావు వయస్సు 27 సంవత్సరాలు తెలగ కులానికి చెందినవాడు నదెండ్ల మండలం బుక్కాపురం గ్రామ నివాసి గ్రానైట్ పాలిషింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు ఇతని తండ్రి రోసయ్యకు ఇద్దరు భార్యలు మొదటి భార్య వెంకట పద్మావతి మరణించిన వ్యక్తికి గోవిందరాజు అనే కుమారుడు ఉన్నాడు రెండో భార్య వెంకట రమణకు కాంతారావు పుట్టాడు గత 10 సంవత్సరాలుగా తండ్రి రోసయ్య కుమారుడు కాంతారావు మరియు భార్య వద్ద నుంచి విడిపోయి, మొదటి కుమారుడు గోవిందరాజు ఇంట్లో ఉంటున్నాడు. రోసయ్య పేరిట 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వాటిలో 1 ఎకరాన్ని గోవిందరాజు, 1 ఎకరాన్ని కాంతారావు పేరిట మౌఖికంగా పంపిణీ చేశాడు, మిగిలిన 1 ఎకరం తన దగ్గరే ఉంచుకున్నాడు. 7 సంవత్సరాల క్రితం బుక్కాపురంలో కాంతారావు ?5 లక్షల వ్యయంతో ఇంటిని నిర్మించాడు, అందులో ?3 లక్షలు అప్పుగా ఉన్నాయి. 4 సంవత్సరాల క్రితం చల్లగుండ్ల గ్రామానికి చెందిన సూర్య అనూష లక్ష్మిను వివాహం చేసుకున్నాడు. అప్పటికే అతనికి ?2 లక్షలు అప్పు ఉండగా పంటలో కూడా ?1.5 లక్షల నష్టం వచ్చింది. ప్రస్తుతం అతను సుమారు ?6.5 లక్షల వడ్డీతో కూడిన అప్పులను చెల్లిస్తున్నాడు. తన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడం కోసం తండ్రిని పలు సార్లు అడిగినా, 1.5 ఎకరాల భూమిని తన పేరిట రిజిస్టర్ చేయడానికి నిరాకరించాడు. దీంతో మనస్థాపం చెందిన కాంతారావు తండ్రిని హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఒకసారి తండ్రి వచ్చినప్పుడు నువక్రాన్ విషం కలిపిన మజ్జిగ ఇవ్వగా, విషం వాసన వచ్చి తండ్రి తాగకుండా వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతని తండ్రి భయంతో ఇంటికి రాలేదు ఇటీవలగా తండ్రిని హత్య చేయాలనే ఉద్దేశంతో కాంతారావు నరసరావు పేటలో ఒక ఉక్కు కత్తిని కొనుగోలు చేసి ఇంట్లో పెట్టి, అవకాశం కోసం ఎదురుచూస్తు బహిర్భూమికి వెళ్ళిన తండ్రిని గుంతలోకి నెట్టి పైకి ఎక్కబోతుంటే రాళ్ళ తో కొట్టి కత్తి తో గొంతు కోసి చంపినందుకు గాను చేయడం జరిగింది సదరు కేసుకు సంబందించి అప్పటి నాదెండ్ల ఎస్సై డి. చెన్నకేశవులు కేసు నమోదు చేయగా అప్పటి చిలకలూరిపేట సర్కిల్ సిఐ అయిన విజయ చంద్ర దర్యాప్తు అధికారి మరియు సిఐ సుబ్బారావు విచారణ పూర్తి చేసి కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేయడమైనది సదరు కేసుపై పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదేశాలమేరకు ట్రైల్ మానిటరింగ్ ద్వారా ప్రస్తుత నరసరావు పేట డి ఎస్ పి కే నాగేశ్వరరావు పర్యవేక్షణలో చిలకలూరిపేట సర్కిల్ సీఐ సుబ్బానాయుడు ఆద్వర్యంలో పోలీసు వారు సరైన సాక్షాదారులను ప్రవేశపెట్టగా కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ బాబు ఎప్పటికప్పుడు కేసుకు సంబంధించిన న్యాయపరమైన పూర్వ దుష్టంతాలను వివరిస్తూ కేసు నిరూపణ అవడంలో కీలక పాత్ర పోషించారు సదరు కేసుకు సంబందించి 13వ ఏ డీ జె అదనపు జడ్జికోర్టు నరసరావుపేట జడ్జి సత్య శ్రీ ముద్దాయికు 302 సెక్షన్ కు గాను జీవిత ఖైదు మరియు 10000/- రూపాయల అపరాధ రుసుం విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

# జాతీయ రహదారి వెంట వ్యర్థాలను దహనం చేయవద్దు

## కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి




**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారుల వెంబడి వ్యర్థాలను దహనం చేయడం వలన వాహనదారులకు, పర్యావరణానికి సమస్యగా ఉంటుందని, స్తానిక పంచాయితీల అధికారులు, జిఎంసి ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో అడ్డుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ అంకిరెడ్డిపాలెం, నల్లపాడు, వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల వెంబడి వ్యర్థాలు గుట్టలుగా వేసి, దహనం చేయడం తీవ్ర సమస్యగా ఉందని, వ్యర్థాలు వేసే వారిని ప్రత్యేక నిఘా పెట్టి అడ్డుకోవాలని, అవసరమైతే అపరాధ రుసుం విధించాలని పంచాయితీ, జిఎంసి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. నగరంలోని డివిజన్ల వారీగా చెత్త తరలింపు కోసం వాహనాలు కేటాయించామని, శివారు ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఉంటే సంబందిత ఇన్స్పెక్టర్రే భాధ్యత వహించాలని హెచ్చరించారు. అనంతరం వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించి, మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ ఎంపిడీఓ కె.శ్రీనివా సరావు, టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వరశాస్త్రి, జిఎంసి డిఈఈ వెంకట రమణ, టిడ్కో డిఈఈ సేతుబాబు, టిడ్కో కోఆర్డినేటర్ సుధాకర్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పత్తిపాడు బస్టాండ్ లో సమస్యలు కొల్లలు..!

## బహిర్ భూమిని తలపిస్తున్న ప్రాంగణం



**ప్రత్తిపాడు , మేజర్ న్యూస్:** రాజధాని అమరావతికి సమీప నియోజకవర్గమైన ప్రత్తిపాడులోని ఆర్టీసి బస్సుస్టాండ్ నేడు బహిర్భూమిని తలపిస్తూ మురుగునీరు, పిచ్చిచెట్టులతో పూర్తి అద్వానం గా మారి బస్సులు లోనికి వచ్చి బయటకు వెళ్ళే మార్గాలు కూడా దుస్థితి లో ఉన్నాయి బస్టాండ్ ప్రత్తిపాడు మెయిన్ సెంటర్ నకు అతి సమీపంలో నున్నా దుస్థితి లో కొట్టుమిట్టాడటానికి పాలకుల నిర్లక్షమే కారణమని ప్రభుత్వాలు మారుతున్న ప్రత్తిపాడు బస్టాండ్ గురించి ఏ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. 1988 సం ప్రారంబించిన ఈ బస్టాండ్ నకు పర్చూరు, కొప్పరు, గణికపూడి, కొం డపాటూరు, మళ్ళాయపాళెం, చినలింగాయపాళెం, చిలకలూరిపేట తదితర ప్రాంతాలకు రాకపోకలు ఈ బస్టాండ్ గుండానే కొనసాగిస్తాయి ఇంతటి ప్రాముఖ్యత కలిగి రాజధానికి దగ్గరలో ప్రత్తిపాడు మెయిన్ సెంటర్లో ఉన్న ప్రత్తిపాడు బస్టాండ్ ను ఇంటిరియర్ మెటీరియల్ తో ఆదునీకరించి, ఎల్ ఈ డి బల్బులు ఫ్యాన్లు, చైర్స్, అమర్చటంతో పాటు, మరుగుదొడ్డుల సౌకర్యం, మంచినీటి సౌకర్యాలు ప్రయానికులకు కల్పించి బస్సు స్టాండ్ ఆవరణను ఫ్లోరింగ్ తో చదును చేసి బస్సులు లోనికి, బయటకు వచ్చే మార్గాలను బాగుచేసి బస్సులు లోనికి వచ్చే విధంగా ప్రజాప్రతిని దులు, అధికారులు చొరవ చూపాలని ప్రత్తిపాడు ప్రాంత ప్రజలు కోరుతున్నారు

# ప్రజల కోసం.. ప్రజల వెంట

- సుపరిపాలనతో ప్రతి ఇంటా సంతోషాలు
- సూపర్ సిక్స్ పథకాలు చెప్పినట్టే 90 శాతం అమలు
- తల్లికి వందనంతో బిడ్డ చదువులకు భరోసా
- సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్
- అడుగడుగునా ప్రజల నుంచి నీరాజనాలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు అంటూ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నసీర్ కు అన్ని ప్రాంతాల నుంచి బ్రహ్మరథం పడుతున్నారు. గత ఐదేళ్లలో రోడ్లు లేక, నీళ్లు రాక, కాలువలు పూడికలు తీయక అవస్థలు పడిన ప్రజలకు.. కేవలం ఏడాది కాలంలోనే అన్ని మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆహ్వానిస్తున్నారు. సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ తో కలిసి గుంటూరులోని ఏడో డివిజన్ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. తొలుత స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎల్లప్పుడూ ప్రజల వెంట నడిచే నాయకుడు మరోసారి పండుగలా కదిలి రావడంతో ఆ ప్రాంత ప్రజలు పులకించిపోయారు. అక్కా.. బాగున్నారా ? నీళ్లు సమయానికి వస్తున్నాయా ? తల్లికి వందనం డబ్బులు పడ్డాయా ? అంటూ ఎమ్మెల్యే నసీర్ ఆప్యాయంగా పలకరించారు. ఆ ప్రాంతంలో తల్లికి వందనం నిధులు పడిన తల్లిదండ్రులు తమకు కూడా పథకం అందిందని, పిల్లలను సంతోషంగా పాఠశాలలకు పంపిస్తున్నామని తెలిపారు. ఏడాది నుంచి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని, దీంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కాలనీల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏ ఒక్కరూ అనారోగ్య కారణంగా ఇబ్బందులు పడకూడదనే మహోన్నత లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు 200 మందికి రూ.3.50 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించామని వెల్లడించారు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో నిరుపేదలకు కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను పూర్తిగా అధిగమించి ప్రగతికి ముందడుగు వేస్తున్నామని వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి తలమానికమైన నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గత ఐదేళ్లలో ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని అటకెక్కించారని మండిపడ్డారు. పీ-ఫోర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో APIDC చైర్మన్ దేగల ప్రభాకర్, దాసరి రాజా మాస్టర్, మద్దిరాల మ్యాని, చిట్టాబత్తిన చిట్టిబాబు , డిప్యూటీ మేయర్ సజీలా, క్లస్టర్ ఇంచార్జ్ కొనకళ్ళ సత్యనారాయణ, EX డిప్యూటీ మేయర్ గౌస్, ఉమా మహేశ్వరి, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ కుదూస్, పెండ్యాల విజయ్ కుమార్, శ్రీనివాస్, ఫారుక్, షౌకత్, అజీస్, పద్మావతి, జమీర్, నూరుల్లా, కోటేశ్వరరావు, బాబ్జి, జాఫర్, పల్లా సుబ్రహ్మణ్యం, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# నగల దుకాణాలపై హాల్‌మార్కింగ్ తనిఖీలు

## అధికారుల కఠిన చర్యలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లోని నగల దుకాణాల్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హాల్‌మార్కింగ్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ ఇటీవల ఒక వీడియో సందేశంలో హెచ్ యు ఐ డి (హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్) హాల్‌మార్కింగ్ గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందించారు.



బిఐఎస్ డైరెక్టర్ ప్రేమ్ సజని సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నగల దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ తనిఖీల సమయంలో హెచ్ యుఐడి హాల్‌మార్కింగ్ లేని ఆభరణాలు గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేయడంతో పాటు, ఆ ఆభరణాలు తిరిగి ఇవ్వబడవని, అదనంగా జరిమానా మరియు శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఇంకా కఠినమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.ఈ నేపథ్యంలో, స్టేట్ చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్ మరియు జనరల్ సెక్రటరీ బొమ్మిశెట్టి శంకర రావు నగల వ్యాపారులకు ముఖ్య సూచనలు జారీ చేశారు. హెచ్ యు ఐ డి హాల్‌మార్కింగ్ ఉన్న ఆభరణాలను మాత్రమే దుకాణాల్లో ప్రదర్శన (డిస్ప్లే)లో ఉంచాలని, బి ఐ ఎస్ అధికారులు ఎప్పుడైనా తనిఖీలు చేపట్టవచ్చని సభ్యులను అప్రమత్తం చేశారు. ఈ విషయంపై గతంలో జరిగిన సమావేశాల్లోనూ, సందేశాల ద్వారా కూడా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కొందరు వ్యాపారులు ఇంకా నిబంధనలను పాటించడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**హెచ్ యు ఐ డి హాల్‌మార్కింగ్ అంటే ఏమిటి**

హెచ్ యు ఐ డి అనేది 6 అంకెల ప్రత్యేక కోడ్, ఇది ప్రతి ఆభరణం యొక్క పరిశుద్ధతను ధృవీకరిస్తుంది. బి ఐ ఎస్ హాల్‌మార్క్ నిబంధనల ప్రకారం, ప్రతి బంగారు ఆభరణంపై బి ఐ ఎస్ లోగో, పరిశుద్ధత (క్యారెట్‌లో), హెచ్ యు ఐ డి నంబర్ తప్పనిసరిగా ఉండాలి. కొనుగోలుదారులు బిఐఎస్ కేర్ యాప్ ద్వారా హెచ్ యు ఐ డి నంబర్‌ను స్కాన్ చేసి ఆభరణం యొక్క ప్రామాణికతను తనిఖీ చేయవచ్చు. 2025 నుండి అమలులోకి వచ్చిన కొత్త నిబంధనలు ఈ ప్రక్రియను మరింత కఠినతరం చేశాయి.

**వ్యాపారులకు సూచనలు** హెచ్ యు ఐ డి హాల్‌మార్కింగ్ లేని ఆభరణాలను దుకాణాల్లో ప్రదర్శించడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధం. బిఐఎస్ అధికారుల తనిఖీల సమయంలో సహకరించాలి. మరియు హాల్‌మార్క్ చేయబడిన ఆభరణాల నమూనాలను అందించాలి. పాత హాల్‌మార్క్ ఉన్న ఆభరణాలను కూడా కొత్త హెచ్ యు ఐ డి నిబంధనల ప్రకారం రీ-హాల్‌మార్క్ చేయించాలి. ఇటీవల విజయవాడలోని శ్రీ లక్ష్మి హాల్‌మార్కింగ్ సెంటర్‌లో నకిలీ హెచ్ యు ఐ డి లేజర్ మార్కింగ్ మిషన్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, 1.072 కిలోల బంగారు ఆభరణాలను సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి చట్టం, 2016 కింద కేసు నమోదు చేయబడింది, ఇది ఒక సంవత్సరం జైలు శిక్ష లేదా కనీసం రూ.1 లక్ష జరిమానాకు దారితీస్తుంది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నగల వ్యాపారులు హాల్‌మార్కింగ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లేనట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొనుగోలుదారులు కూడా బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు బి ఐ ఎస్ లోగో, పరిశుద్ధత, మరియు హెచ్ యు ఐ డి నంబర్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు.

# అనధికారిక లేఅవుట్లు ప్లాట్లు క్రమబద్ధీకరణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అనధికార లే-అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020 (సవరణ)ను సద్వినియోగం చేసుకోవాలన్ననగర కమిషనర్ పులి శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వం అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం-2020ని పొడిగించి జిఓ.ఎంఎస్.నెం.134, తేది 26-07-2025 సవరణ ఉత్తర్వులు జారీ చేశారని, ఈ పథకంలో రాష్ట్రంలో జూన్ 30, 2025 వరకు వేసిన అనధికార లే అవుట్లు, ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము, 14 శాతం ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకంకు లైసెన్సు సర్వేయర్, ఇంజనీర్లు లేదా ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్లో ఉన్న స్థలం యొక్క ప్లాన్లు తయారు చేసుకొని, అపరాధ రుసుములో 50శాతం (లేదా కనిష్టం రూ.10వేలు) చెల్లించి, జూలై 26 నుండి 90 రోజుల లోపు (అక్టోబర్ 24లోపు) ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పథకంలో 45 రోజులలోపు పూర్తీ రుసుం చెల్లించిన వారికి 10 శాతం, 45 నుండి 9 0 రోజుల్లో చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. గడువు అనంతరం క్రమబద్దీకరించుకోని అనధికార లేఅవుట్లు/ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ అనుమతించబడవన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ శాఖ యొక్క నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్ లో నమోదు చేయబడతాయని, అటువంటి సైట్లలో ఏదైనా అమ్మకం/కొనుగోలు వంటి లావాదేవీలు అనుమతించబడవని స్పష్టం చేశారు. వివరాలకు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక ఏసిపి వెంకటేశ్వరరావును సంప్రదించవచ్చని తెలిపారు.